# U-20-A
## సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
### పార్టు - ఎ & బి

తరగతి : 9 (గరిష్ఠ. మార్కులు : 40) సమయం : 2.45 ని॥

---

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని॥ల సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 30 పార్ట్ - ఎ సమయం : 2 గం॥లు

I. <u>అవగాహన - ప్రతిస్పందన</u> (12 మార్కులు)

అ) 1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 4

ఆ దుర్యోధనుడంత మాత్రమును జేయంజాలండో కాని, పెం
పేదం గ్రూరత కోర్వరాదు, సిరి నాకేలందునే, గ్రాసవా
సోదైన్యంబులు వచ్చు నాయరయునీ చుట్టాలకుం, గావునన్
మోదంబందుట గల్గుc గౌరవులు నేముం బొంది శ్రీనొందినన్.

(లేదా)

రంగదరాతి భంగ, ఖగ రాజతురంగ, విపత్పరంపరో
త్తుంగ, తమః పతంగ, పరితోషితరంగ, దయాంతరంగ, స
త్సంగ, ధరాత్మజాహృదయసారసభృంగ, నిశాచరాబ్జమా
తంగ, శుభాంగ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ!

అ) 2. క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి. 1 x 4 = 4

కావునశాంతి ..................................................

..................................................

..................................................

.................................................. జనార్దనా!

(లేదా)

కోరికతో ధనాఢ్యుడని ..................................................

..................................................

..................................................

.................................................. శ్రీకరరాజశేఖరా!

ఇ) ఈ క్రింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కలాం రామనాథపురంలో హైస్కూల్లో స్థిరపడగానే ఆయనలోని పదిహేనేళ్ళ జిజ్ఞాసువు మేల్కొన్నాడు. కలాం తన ముందు పరచుకుని ఉన్న జీవితావకాశాల గురించి ప్రత్యామ్నాయాల గురించి ఇదమిత్థంగా ఏమి తెలుసుకోలేని ఒక నవ ఔత్సాహికుడైన ఆయనకు ఉపాధ్యాయుడు ఇయదురై సోలోమన్ ఆదర్శపథ నిర్దేశకుడయ్యాడు. ఉదార విశాల దృక్పథంతో ఆయన తన తరగతి గదిలోని విద్యార్థుల్ని ఉత్సాహపరచేవాడు. మందబుద్ధి శిష్యుడు ఉత్తమ గురువు నుంచి నేర్చుకోగలిగే దానికన్నా ఉత్తమ విద్యార్థి చెడ్డ ఉపాధ్యాయుడి నుంచి కూడ ఎక్కువ నేర్చుకోగలడనేవాడు కలాం.

ప్రశ్నలు : 4 x 1 = 4

3. కలామ్‌గారు తనకు మార్గదర్శిగా ఎవరిని భావించారు?

4. ఉత్తమ విద్యార్థి లక్షణమేమిటి?

5. కలామ్ ఏ విషయం గూర్చి సందిగ్ధంలో ఉన్నారు?

6. పై పేరానుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి?

[ Contd... 3rd

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (18 మార్కులు)

అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4 x 2 = 8

7. నరసింహ శతక పద్యంలో గల విషయాలు నేటి సమాజానికి ఎంతవరకు అవసరమో వివరించండి?

8. సరస్వతీ ప్రసన్నత అంటే ఏమిటి? ఆ ప్రసన్నత ఎప్పుడు లభిస్తుంది?

9. సంగీత సాహిత్య సమ్మిళితమైన శివతాండవాన్ని ఆవిష్కరించిన కవిని గూర్చి రాయండి.

10. స్వభాష పాఠం నేపథ్యం వివరించుము

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి. 2 x 5 = 10

11. ప్రపంచశాంతిని కాంక్షించడం అందరి కర్తవ్యం కదా! అలాంటి శాంతిని కోరుతూ ధర్మజుడు ఏం చెప్పాడో మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

సత్వరజస్తమోగుణ ప్రధానంగా సాగిన శివతాండవాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.

12. స్త్రీ సమాజాభివృద్ధికై సరోజినీదేవి చేసిన ప్రసంగంలో ముఖ్యాంశాలేవి?

(లేదా)

గ్రాంథికభాష వ్యావహారిక భాషలంటే ఏమిటి? వాటి మధ్య తేడాలను వివరించండి.

Regd.No. [ ] **U-20-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1

## పార్టు - బి

తరగతి : 9 (గరిష్ఠ మార్కులు: 10 ) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 6 | 7 - 12 | 13 - 32 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................................. క్రమ సంఖ్య : ...............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

III. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణం) (10 మార్కులు) $20 \times \frac{1}{2} = 10$

ఈ క్రింది వానికి సరియైన జవాబును గుర్తించి బ్రాకెట్లలో అ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.

13. సురేఖకు అందరూ బాగుండాలని ఆకాంక్ష
(గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి)
ఎ) అంక్ష బి) కోరిక సి) ఆశయం డి) కొరకం

14. స్త్రీలకు విరులు అన్న మక్కువ ఎక్కువ
(గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి) [ ]
ఎ) ఆభరణాలు బి) కేశాలు సి) వంకీలు డి) పూవులు

15. ధరిత్రి పుత్రిక సీత -
(గీతగీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి) [ ]
ఎ) అవని - అవని బి) ధరణి - ధర సి) భూమి - భారం డి) నింగి - నేల

[ Turn Over

16. దేవతలు సముద్రం మథించగా, పయోధి నుంచి అమృతం సిద్ధించింది. [ ]
(గీతగీసిన పదానికి పర్యాయ పదం గుర్తించండి)
ఎ) సరోవరం బి) కాసారం సి) అకూపారం డి) కాసారం
17. వెడల్పైన ముఖం కలది. (వ్యుత్పత్తి పదం గుర్తించండి.) [ ]
ఎ) పుండరీకం బి) పంచాస్యం సి) జలజాతం డి) భుజంగం
18. మధువనమంతా మధువ్రతము లతో నిండి ఉంది.
(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి) [ ]
ఎ) వధువు సేకరించడం వ్రతంగా గలది
బి) మధువు సేకరింపకపోవడం వ్రతంగా గలది
సి) మధువును సేకరించడం వ్రతంగా లేనిది
డి) మధువును సేకరించడం వ్రతంగా కలది
19. సూర్యుడు ఉదయించగానే స్నేహితుడు మా ఇంటికి వచ్చాడు.
(గీతగీసిన పదాలకు నానార్థపదం గుర్తించండి) [ ]
ఎ) భానుడు బి) భాస్కరుడు సి) మిత్రుడు డి) చెలికాడు
20. ఊరిమీద పడిన గజము ను చూచి జనులు కకావికలయ్యారు.
(గీతగీసిన పదానికి నానార్థాలు గుర్తించండి) [ ]
ఎ) ఏనుగు – అజాగళం
బి) ఏనుగు – మూడడుగుల దూరం
సి) ఏనుగు – హస్తి
డి) ఏనుగు – ఏడడుగుల దూరం
21. నీవు చెప్పిన మాటలు ఆశ్చర్యము కలిగించాయి.
(గీతగీసిన పదానికి వికృతిపదం గుర్తించండి.) [ ]
ఎ) అచ్చెరువు బి) అచెరువు సి) అచెరువు డి) అస్చెరువు
22. పెద్దలపట్ల గారవము ను ప్రదర్శించుట మంచిది.
(ప్రకృతి పదం గుర్తించండి) [ ]
ఎ) గర్వము బి) గరువము సి) గౌరవం డి) గార్వం
23. పగయడగించు కొని యుండుట చాలా మంచిది.
(గీతగీసిన పదానికి సంధి గుర్తించండి) [ ]
ఎ) యణాదేశసంధి బి) అత్వసంధి
సి) ఉత్వసంధి డి) యడాగమసంధి

[ Contd... 3rd

24. సత్కీర్తి దిగంతము వరకు వ్యాపిస్తుంది. (గీతగీసిన పదానికి సంధి విడదీయుము) [ ]

ఎ) దిక్ + అంతము

బి) దిస్ + అంతము

సి) దిగం + తము

డి) దిః+అంతము

25. నాదేశం పుణ్యభూమి గా పేరొందినది (గీతగీసిన పదానికి సమాసం గుర్తించండి) [ ]

ఎ) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం

బి) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

సి) విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం

డి) ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం

26. కార్యాలోచనము ను ఒంటరిగా చేయరాదు – (గీతగీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.) [ ]

ఎ) కార్యము వల్ల ఆలోచనము

బి) కార్యము యొక్క ఆలోచనము

సి) కార్యమును గురించి ఆలోచనము

డి) కార్యమును ఆలోచనమును కలుగుట

27. మ, స, జ, స, త, త, గ అనే గణాలుగల పద్యమేది? [ ]

ఎ) మత్తేభం బి) ఉత్పలమాల

సి) చంపకమాల డి) శార్దూలం

28. 11వ అక్షరం యతిస్థానంగా గల పద్యం. [ ]

ఎ) ఉత్పలమాల బి) చంపకమాల

సి) తేటగీతి డి) మత్తేభం

29. వాగ్దేవి ని ఆరాధించడం నా అభిమతం (గీతగీసిన పదానికి గణం గుర్తించండి) [ ]

ఎ) మ గణం బి) స గణం సి) త గణం డి) భ గణం

30. ఓ రాజా ! నీవే కీర్తిమంతుడవు – చంద్రుడే కాంతిమంతుడు [ ]
(అలంకారాన్ని గుర్తించండి)

ఎ) ఉపమాలంకారం
బి) రూపక
సి) ఉత్ప్రేక్ష
డి) దృష్టాంత

31. ఉపమాలంకారం లక్షణం గుర్తించండి. [ ]

ఎ) ఉపమేయమునందు ఉపమాన ధర్మం ఆరోపించడం

బి) ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పుట.

సి) ఉపమేయ ఉపమానములకు మనోహరమైన సాదృశ్యం చెప్పడం

డి) ఉపమాన ఉపమేయాలకు భేదం చెప్పుట

32. కందర్ప దర్పదములగు సుందర దరహాసములు – [ ]
ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి.

ఎ) వృత్త్యనుప్రాస
బి) లాటానుప్రాస
సి) ఛేకానుప్రాస
డి) అర్థాంతరన్యాస